



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం, 7 జూలై 2025


## బాబూ జగ్జీవన్‌రామ్

# ఆశయాలను సాధిద్దాం

### ఎమ్మెల్యే టిఆర్ఆర్...



డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళ్ళు అర్పిస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (జులై 06)** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పరిగి పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులు, సామాజిక న్యాయసాధకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘ సంస్కర్త,హరిత విప్లవంలో కీలక భూమిక పోషించిన భారత మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబు జగ్జీవన్ రామ్ సేవలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.

**పండుగ సాయన్న జీవితం స్ఫూర్తిదాయకం - ఎమ్మెల్యే టి ఆర్ ఆర్....**

పండుగ సాయన్న జయంతి సందర్భంగా పరిగి పట్టణంలోని పండుగ సాయన్న విగ్రహానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి మిగతా 3లో

## పెద్ద చెరువు క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి

**బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 06)** :మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెద్ద చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణాన్ని మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఆదివారం నాడు ఈ ప్రాంగణంలో వాలీబాల్ కోర్టు, క్రికెట్ మైదానం, వాకింగ్ ట్రాక్ వంటి వసతుల నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి పనులను స్వయంగా సబితా రెడ్డి సమీక్షించారు. అక్కడే ఉన్న క్రీడాకారులతో ముచ్చటి స్తూ, వారు ఎదుర్కొంటున్న అవసరాలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాంగణం అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని అధికారులను స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్



దిండు భూమేష్ గౌడ్, సిద్దాల బీరప్ప, మేకల రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, ప్రవీణ్,రజాక్, మాతంగి మాధవి, డి ఇ వేణుగోపా ల్, ప్రజాప్రతినిధులు కాల నివాసులు అభిమానులుతదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

2 లో

రాజకీయ లబ్ధి కోసమే

## ఆరోపణలు

○ పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు ○ ఎమ్మెల్యేని విమర్శించే నైతిక హక్కు మంచి రెడ్డికి లేదు

○ ఎమ్మెల్యే మల్లారెడ్డి పై ఆరోపణలు ఖండిస్తున్నాము కాంగ్రెస్ నేతలు

○ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

### చేసిన నిందితులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలి

### ఎస్పీకి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశం



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 06):** వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆత్మ బంధువు, భారతరత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం ధ్వంసం ఘటన పట్ల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.సంఘటనపై ఆయన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో ఫోన్లో మాట్లాడి జరిగిన సంఘటనపై విచారణ జరిపి త్వరగా నింధితులను గుర్తించి కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా అంబెద్కర్ గారి విగ్రహానికి తక్షణమే మరమ్మతులు చేసి యధాస్థితికి తీసుకురావాలని సూచించారు.

### మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం

# సమాజానికే సిగ్గుచేటు

### వికారాబాద్ మాల మహానాడు అధ్యక్షుడు వెంకటేష్



విగ్రహాన్ని ధ్వంసం చేసిన దృశ్యం

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జూలై 06) :** గత వారం రోజుల కింద కులకచర్ల మండల పరిధిలోని వ ు ట్ల పా డ ు గ్రామంలో నేడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోనే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ చేతి భాగాన్ని ధ్వంసం చేయడం స వ ూ జా ని కి సిగ్గుచేటు అంటూ ఇలా అడుగడుగునా ఏదో ఒక దగ్గర ఇలా జరగడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.ఎన్ని చట్టాలు ఉన్నా మూరు?లు ఇలా చేయడం సమాజం పట్ల మాయని మచ్చగా మిగిల్చి అ ది, కా ర ు ల ు నిందితులను కఠినంగా శిక్షించి కారాగార శిక్ష విధించాలని అన్నారు.నిందితులను త్వరగా గుర్తించి శిక్ష విధించని ఎడల దళిత బహుజన,మాల మహానాడు సంఘాల నుంచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.



# రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు

మంచాల, మేజర్ న్యూస్ (జులై 06) : మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తన రాజకీయ లబ్ధికోసమే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు రాంరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ జయమ్మ, నాయకుడు విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని మంచిరెడ్డి రాజకీయ లబ్ధి కొరకు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అభివృద్ధిపై ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు, అర్హత మంచిరెడ్డికి లేదన్నారు. డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందవద్దని ఇళ్లలో కావలసిన మౌలిక వసతులు కల్పించి త్వరలోనే లబ్ధిదారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఏ ఒక్క పేదవానికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. గతంలో మంచిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాళ్లపల్లిగూడలో 400 ఎకరాల్లో ఫుడ్ ప్రాసెపింగ్ కంపెనీ, రంగాపూర్ అబ్జర్వేటరీ వద్ద అగ్రికల్చర్ యూనివర్సిటీ, శివన్నగూడ ప్రాజెక్టు , గాడివంపు వాగు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. మంచాల మండలానికే 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత మల్‌రెడ్డిది అన్నారు. బీఆర్ఎస్ హయంలో చెన్నారెడ్డి గూడ గ్రామంలో ఒక్క శిలాఫలకం కూడా లేదన్నారు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెన్నారెడ్డి గూడ గ్రామానికి రూ. 1కోటి 20లక్షలు నిధులు మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిదేనని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలో లబ్ధికోసమే మంచిరెడ్డి డబుల్ బెడ్ రూం ఇళ్ల డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమ పాలనను చూసి ఓర్వ లేక .. తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్ ముదిరాజ్ , పల్లాటి జయానందం, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, నాయకులు రమాకాంత్ రెడ్డి, పెర్క మూర్తి, వీరేష్ గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్, ఐలేష్ యాదవ్, శ్రీనివాస్, మార సురేష్, వెంకటేష్, కుమార్, ప్రవీణ్, కరుణాకర్ రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాక్సిన్ వేయించాలి

## –చేవెళ్ల పశుసంవర్ధక శాఖ ఏడీ తిరుపతిరెడ్డి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 6)** : రేబిస్ వ్యాధి జంతువుల ద్వారా మానవులకు సంక్రమించే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని చేవెళ్ల పశుసంవర్ధక శాఖ ఏడీ తిరుపతిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం 12కుక్కలకు, 2కుక్క పిల్లలకు రేబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రేబిస్ వ్యాధి జంతువుల నుంచి మానవులకు సంక్రమిస్తుందని, ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని అన్నారు. ఈ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ ఒక్కటే ప్రధానమార్గమని సూచించారు. పెంపుడు కుక్కలు పెంచుకునేవారు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేయించాలన్నారు. వ్యాక్సినేషన్ కుక్కల ఆరోగ్యంతో పాటు మానుషుల ఆరోగ్యానికి కూడా రక్షణ కలిగిస్తుందన్నారు. ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం చేవెళ్ల పశువైద్యాశాలలో నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ, యానిమల్ సిబ్బంది మహ్మద్ ఖాలీల్ తదితరులు ఉన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న పశుసంవర్ధక శాఖ ఏడీ తిరుపతిరెడ్డి

# యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 06):యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహారాష్ట్ర నాందేడ్ జిల్లాకు చెందిన రుక్సానా బేగం 15 సంవత్సరాల క్రితం తమ సొంత రాష్ట్రం నుండి జీవనోపాధి కోసం పహాడీ షరీఫ్ ప్రాంతానికి వచ్చి చార్మినార్ మసీద్ దగ్గర నివాసం ఉంటున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె పెద్ద కుమారుడు రిజ్వాన్ షేక్ (17) ఈ నెల 5న తన తండ్రి పనిచేస్తున్న చికెన్ షాపు వద్దకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. బయటికి వెళ్లిన తన కొడుకు తిరిగి రాకపోవడంతో రుక్సానా బేగం తన భర్తకు ఫోన్ చేసి తన కొడుకు గురించి ఆరా తీసింది. అయితే తన కొడుకు తన దగ్గరికి రాలేదని ఆమె భర్త సమాధానం ఇవ్వడంతో, కుటుంబ సభ్యులు అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో వారు పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి, ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 06):** తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్ రామచంద్ర రావుని ఆదివారం వారి నివాసంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ విశ్వనాథ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ విజేందర్ రెడ్డి, శ్రీకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కేశంపేటలో గోడపత్రిక విడుదల



కేశంపేటలో గోడపత్రికను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 06):** తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు కోసం ఈ నెల 12న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించనున్న రౌండ్‌టేబుల్‌కు సంభంధించిన గోడపత్రికను ఆదివారం జాగృతి నాయకులు విడుదల చేశారు. 12న జరగబోయే రౌండ్‌టేబుల్ సమాశానికి బిసిలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు సీమల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎదిరె వెంకటయ్య, అశోక్, సీమల శ్రీనివాస్, పల్లాటి కృష్ణయ్య, గుత్తి రంగయ్య, తిరుప తయ్య, గోపాల్, వెంకటయ్య, వల్కె శ్రీనివాస్, శేఖర్, రాఘువేందర్, లింగస్వామి, సుధాకర్, మహేష్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

## రావిర్యాలలో ఘనంగా మొహరం పండుగ

**జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:6):**

ఆదివారం నాడు మండల పరిధిలోని ఎదిర, రావిర్యాలలో ఘనంగా పీర్ల పండుగ జరుపుకొన్నారు. ఈ రెండు గ్రామాల నుంచి ప్రజలు మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ ను జరుపుకొన్నారు. ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రాపోల్ బాల్ రాజు తెలిపారు. ఈ ఉదయం 5. గంటల సమయములో అలవ్ ఆడుతూ పాడుతూ పీర్లను ఏత్ కునె వారు ఊగుతూ పీర్లను ఏత్కుని గ్రామములో ఆడుతూ పాడుతూ నృత్యం చేస్తూ మక్క కు అంటే రెండు గ్రామాల మద్యన ఒక మర్రిచెట్టు క్రింద ఈ రెండు గ్రామాల పిర్లు కల్సుకొని వస్తాయని మాజీ ఎంపిటిసి బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు వీక్షించారు.

# భక్తి శ్రద్ధలతో ఫీర్ల పండుగ




దాసర్లపల్లిలో ఫీర్ల ఊరేగింపులో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ

**కందుకూరు,మేజర్‌న్యూస్ ( జూలై 06):** కందుకూరు మండలంలోని పలు గ్రామాలలో ఫీర్లను ఊరేగించి మొహరం పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. దాసర్లపల్లిలో మాజీ సర్పంచ్ తాండ్ర దేవేందర్, మాజీ ఎంపీటీసీ ఇందిరలు పీర్లకు దట్టీలు కట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. నేదునూరులో మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఫీర్ల ఊరేగింపులో కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ పాల్గొన్నారు. సాయంత్రం ఫీర్లను సంప్రదాయ బద్ధంగా సాగనంపారు. హిందూ, ముస్లీంలు కలిసి ఫీర్లను ఎత్తుకుని డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరిగారు. అనేక మంది భక్తులు పీర్లకు దట్టీలు కట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు.



నేదునూరులో ఫీర్ల ఊరేగింపులో భక్తులు

# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రేవంరెడ్డి



**కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 06):** అనారోగ్యంతో బాధపడుతూ.. మెరుగైన చికిత్స చేయించుకుని ఆర్థిక భరోసాను ఇచ్చే సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అగర్‌మియా గూడ గ్రామానికి చెందిన ఎన్.శ్రావణికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును సోమవారం లబ్దిదారునికి లిక్కి జంగారెడ్డిలో కలిసి అందించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్లాట్ల పంపిణీ ఏర్పాట్లు సజావుగా జరిగేటట్లు చూడాలి

## కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి



**కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై06):** కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్‌లో ఫార్మాసిటీ లేఔట్‌లో లాటరీ ప్రక్రియ ద్వారా అందించే కార్యక్రమం సజావుగా జరిగేటట్లు చూడాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సూచించారు. సోమవారం డ్రాకోసం వచ్చే రైతుల కోసం ఏర్పాటు సమావేశ మందిరంలో అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, వారికి సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ప్లాట్ల కోసం డ్రా తీసే లబ్దిదారులను ఎంపిక చేసే కార్యక్రమం ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. రైతులు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలో తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

# బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిద్దాం

మొదటిపేజీ తరువాయి... ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో పేదరికంతో అలమట ిస్తున్న ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు పండుగ సాయన్న జీవితం స్ఫూర్తిదాయక మని, సాయన్న త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి ఉండాలని అన్నారు. అదేవిధంగా పరిగి పట్టణంలో ముదిరాజ్ సోదరులు ముదిరాజ్ భవనాన్ని నిర్మించాలని కోరడం జరిగిందని ఇదే విషయాన్ని కలెక్టర్ గారితో కూడా చర్చించడం జరిగిందని, అతి త్వరలోనే ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి తానే స్వయంగా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు,పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్,



పండుగల సాయన్న విగ్రహానికి నివాళ్ళు అర్పిస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నరసింహులు, నస్కల్ చంద్రయ్య, కుడుముల వెంకటేష్, అనంత రాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,షోయబ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్లు కూల్చీ గీత కార్మికులకు
# కడుపు కోత మిగిలిచితే ఊరుకునేది లేదు

**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**



గీత కార్మిక సంఘం నాయకుల దీక్షకు సంఘీ భావం తెలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 06) : వందల సంవత్సరాలుగా గీతన్నలకు ఉపాధిగా నిలి చిన తాటిచెట్లను కూల్చి గీత కార్మికులకు గుండె కోత మిగల్చవద్దని, చెట్లను తిరిగి నాటాలని మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పోచా రం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు ప్రక్కన ఓ రియల్ ఎస్టేట్ సంస్థ దాదా పు 12 ఎకరాలలో చేస్తున్న లే అవుట్‌లో ఉన్న గీత కార్మికులకు ఉపాధిగా నిలిచిన 85కు పైగా తాటి చెట్లను రాత్రికి రాత్రి కూల్చివేయడంతో స్థానిక వెంకటాపూర్, చౌదరిగూడ, నారపల్లి, అనుంబంధ గ్రామాల ఆధ్వర్యంలోని కల్లు గీత కార్మిక గౌడ సం ఘం కొర్రెముల ఆదివారం నిర్వహించిన నిరవదిక నిరహార దీక్షకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంఘి బావం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ సంస్థలు అధికారులను మచ్చిక చేసుకొని అనుమతులు తీసుకొని గీత కార్మికులకు ఉపాధిగా నిలిచిన తాటి చెట్లను తొలిగించాలని ఏ చట్టం చెప్పడం లేదని, సదర్ సంస్థ చెట్లను నరికి వేయకుండా ఒక చోటు నుండి తీసి మరో చోట నాటాలని తెలిపారు. అలా కాకుండా సదర్ రియల్ ఎస్టేట్ సంస్థ 300 మంది కల్లు గీత కార్మికులకు ఉపాధిగా నిలిచిన చెట్లను నరికి వేయడం ఏమిటని మండిపడ్డారు. ఎక్సైజ్ శాఖ మంత్రి ఇట్టి ప్రాంతాన్ని సందర్శించి గీత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

ఇట్టి వెంచర్‌లో ఉన్న లోపాలపై అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో గీత కార్మిక సంఘం అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, మాజీ సర్పం చులు బైరు రాములు గౌడ్, దేశం బాలరాజ్ గౌడ్, నాయకులు పల్లె బాబురావు గౌడ్, బండ్లగూడెం అనిల్ గౌడ్, భైరు పాండు గౌడ్, కట్ట అయినేయులు గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి...

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



**దోమ, మేజర్ న్యూస్ (జూలై 06):**
స్థానిక ఎన్నికలలో బిజెపి శ్రేణులు సత్తా చాటి అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. దోమ మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు బొంగు మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 30 అడుగుల బిజెపి పార్టీ జెండాను స్థానిక నాయకులతో కలిసి ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..

దోమ మండలంలోని 36 గ్రామపంచాయతీలను, వార్డ్ మెంబర్లను బీజేపీ అభ్యర్థులను గెలిపిం చేందుకు కృషి చేయాలని అన్నారు. బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, స్థానిక ఎన్నికలలో దానిని బీజేపీ ఆయుధంగా వాడుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నికలలో బిజెపి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. అనంతరం ఉట్టుపల్లి తండా వాసులు త్రాగునీరు లేక అవస్థలు పడుతున్నామని బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డికి విన్నవించారు. త్రాగునీటి అవసరాలకు బోరు వేయిస్తానని తండావాసులకు శరత్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు, బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప,బిజెపి రాష్ట్ర నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, రమేష్ కుమార్ మేకల యాదయ్య,జిల్లాకార్యదర్శి పొరల అనంతయ్య జిల్లా కార్యవర్గ సభ్యులుబాలరాజ్, దోమ నర్సింలు, ప్యాట అశోక్ కుమార్,సాగర్ పాల్గొన్నారు.

## ఎస్ఐ రమేష్‌నీ ఘనంగా సన్మానించిన దళిత సంఘాల నాయకులు



ఎస్ఐనీ సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 06)**
ఈ నెల 2న మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ధ్వంసం చేసిన సంఘటన విధితమే, ఈ కేసు విషయంలో స్థానిక ఎస్ఐ రమేష్ మరియు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అనతి కాలంలోనే కేసును చేదించి దుండగులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించి న సందర్భంలో ఆదివారం మండల దళిత సంఘ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఎస్ఐ ను మరియు సిబ్బందిని మర్యాదపూ ర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, డిసిసి జిల్లా ఉపా ధ్యక్షులు భీంరెడ్డి, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, ఎస్టి ఉద్యోగ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యహరిచంద్ర, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, జోగు వెంకటయ్య గౌడ్, కొమ్ము శ్రీనివాస్, భాస్కర్, నాగని బిచ్చయ్య, జంబు వెంకటయ్య, దగ్గుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి...

**మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ నివాళి**



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 06):**
ఘట్‌కేసర్ లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ పాల్గొని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, స్థానిక మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య తో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, మండల, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ కుమార్, సంజీవరెడ్డి, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 06) : బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామంలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అయన సమాన త్వం కోసం పోరాడిన మహనీయుడు ఆయన అంటరానివారి కోసం సమాన త్వం సాధించడానికి అంకితమైన “అఖిల భారత అణగారిన వర్గాల కూటమి” (ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్) స్థాపనకు సహకరించారు అని వైస్ ప్రెసిడెంట్ కత్తుల విశాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జొన్నాడ యాదగిరి వైస్ ప్రెసిడెంట్ కత్తుల.విశాల్, జే.రాఘవేందర(సొసైటీ బ్యాంకు డైరెక్టర్ మరియు మాజీ ఉప సర్పంచ్),బి.పెంటయ్య(మాజీ సర్పంచ్, మాజీ బ్యాంకు డైరెక్టర్ ), వి.చంద్రయ్య (మాజీ ఎంపీటీసీ), వి.రాజుచారి(మాజీ వార్డ్ మెంబర్), కె.ప్రశాంత్(మాజీ వార్డ్ మెంబర్), కె.సుభాష్(మాజీ వార్డ్ మెంబెర్)కె. తిరుపతి(గ్రామ ఆలయ కమిటీ మాజీ చైర్మన్) కె.లక్ష్మయ్య, సి.వెంకటేష్, కె.యాదయ్య,జే.శ్రీకాంత్, కె.రూపసాగర్, కె.పృథ్వీ రాజ్,జే.సుందర్ రాజ్, కె.రాఘు, రాకేష్, కె.ప్రదీప్, జే.మహేశ్, జే.అఖిల్ గ్రామ మాజీ సర్పంచులు,బ్యాంకు డైరెక్టర్లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కమిటీ సభ్యులు నాయకులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శం...

–సొసైటీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 6) :** అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శనీయమని తెలిపారు. పేదరికం, నిరక్షరాస్యత అధికంగా దళిత వర్గాల్లో చైతన్యం నింపి వారి హక్కుల కోసం పోరాడారని అన్నారు. దళితుల అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మాణిక్యం, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, సాయన్న తదితరులు ఉన్నారు.



# బీర్‌ఎస్ నాయకులపై చర్యలు తీసుకోండి



పట్టణ సిఐకి ఫిర్యాదును అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 06): షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఉద్దేశించి బీఆర్ఎస్ నాయకుల హెచ్చరికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ యువనేత అంశంపై స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో యువనేత కూడా పాత్రదారులుగా ఉన్నారని త్వరలోనే పూర్తి విషయాలు బయటకు వస్తాయని తెలిపారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నాయకులు మన్నె నారాయణ యాదవ్ , లక్ష్మన్ నాయక్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, సందీప్, సంజు నాయక్, శ్రీనివాస్‌లు మీడియా ముఖంగా 48 గంటల్లో యువనేత ఎవరో చెప్పకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించినట్లు వారు ఫిర్యాదులో పేర్కోన్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదు ప్రతిని పట్టణ సిఐ విజయ్‌కుమార్‌కు అందించిన అనంతరం కాంగ్రెస్ నాయకులు రఘునాయక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఏసిపి అధికారి ద్వారా విచారణకు హాజరుకావాలని సమాచారం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ త మ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఇందులో ఓ యువనాయకుడి పాత్ర ఉందని తెలిపార న్నారు. అయితే గుమ్మడి కాయల దొంగ ఎవరంటే బుజాలు తడుముకున్నట్లు కొందరు బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావే శం పెట్టి ఎమ్మెల్యేను హెచ్చరించడం చూస్తే ఏమని అర్థం చేసకోవాలో తెలుపాలన్నారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తూ ఫోన్‌ట్యాపింగ్ చేసిన వ్యవహారంపై కాంగ్రెస్ నాయకులు స్పందిస్తే కొంతమంది కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని దీని వెనక ఎవరి హస్తం ఉందో పోలీసులు నిగ్గుతేల్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమై ఎందకు కొందరు తమను అనుకరించుకుంటున్నారో అనే విషయాన్ని స్థానిక పోలీసులు విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రాహిం తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్ గూడలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ

- ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని జండా ఎగరవేశారు

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 06): అల్మాస్ గూడ లో బిజెపి పార్టీ జెండాను జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ తోపాటు అందెల శ్రీరాములు చేతుల మీదగా ఆవిష్కరించారు.మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో అల్మాస్ గూడ లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి నీ పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జెండా విచ్చేసిన అతిథులు ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ పిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణ అమ్మకు వందనం కార్యక్రమంలో 75 వేల వరకు మొక్కలు నాటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికగా నాటిన జిల్లాగా మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎలక్షన్స్ లో భారతీయ జనతా పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి డివిజన్ కి మండలానికి గ్రామానికి వెళ్లి నరేంద్ర మోడీ11 సంవత్సరాల అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. అనంతరం అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రె మలేష్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మా రెడ్డి, దడిగ శంకర్, బంగారు అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, అమిత శ్రీశైలం చారి, జక్కిడి మధుసూదన్ రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, ఎల్చల భాస్కర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శూర కర్ణ రెడ్డి, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, నరేందర్ చారి, కుమార చారి, మహేందర్ రెడ్డి,శశివర్ధన్ రెడ్డి, రాంబాబు గౌడ్, లక్ష్మీనారాయణ యాదవ్, బంగారు రవికాంత్, జంగా చారి, మంజుల రాణి, శ్రీకాంత్ రెడ్డి, బిట్టు, సతీష్ నంద, పవన్ కుమార్ పటేల్, అడికే రవితేజ, శ్రీధర్ నాయక్, సంతోష్ నాయక్ వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.





అల్మా స్ గూడలో బిజెపి జెండా ఆవిష్కరణ.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజుగొల్లూరి



**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై6):** మండంలోని చిన్నా తూప్రా గ్రామానికి చెందిన దేశాల యాద మ్మ ఆనారోగ్యం సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థిక పరిస్థితి బాగలేక చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు రాజుగొల్లూరిని సంప్రదించాగా ఆయన వేంటనే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెఎల్‌ఆర్‌ను కలసి సిఎం రిలిఫ్ పంఢ్‌ను అప్లయ్ చేయించారు. ఆదివారం మండలంలోని చిన్నతూప్రా గ్రామంలో లబ్ధిదారులకు సిఎం రిలిఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య పరిరక్షణకు సిఎం సహాయం నిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు వరంలాంటిదని తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆధునాతన వైద్య సేవలను పొందేందుకే సిఎం సహాయ నిధి అండగా ఉంటుందని అన్నారు. యాదమ్మ కుటుంబ సభ్యులైన ప్రేమ్‌కుమార్‌కు 60వేల రూపాయాల సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు రమేష్,జనరల్ సెక్రటరీ రవికుమార్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

### ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి



**మంచాల, మేజర్ న్యూస్ (జులై 06) :** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్ ఏర్పాటు చేసిన మన ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ..యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి, ఎవరికి నచ్చిన రంగాన్ని వారు ఎంచుకొని ఆర్థికంగా రాణించాలని సూచించారు. నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ..కస్టమర్ల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, సదానందం, పెర్క మూర్తి, ఐలేష్ యాదవ్, ప్రదీప్ రెడ్డి, మహేష్ గౌడ్, శ్రీనివాస్, బాల్‌రాజ్, ధన్‌రాజ్, చరణ్, నల్ల భరత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## నోములలో ఘనంగా మహంకాళి బోనాలు

### అలరించిన ఒగ్గు కళాకారుల నృత్యాలు



**మంచాల, మేజర్ న్యూస్ (జులై 06) :** మండలంలోని నోముల గ్రామంలో ఆదివారం మహంకాళి బోనాలు ఘనంగా నిర్వహించారు. బోనాల ఊరేగింపులో ఒగ్గు కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. బోనాల ఊరేగింపు చూసేందుకు ప్రజలు తరలివచ్చారు. మహిళలు, యువతులు, శివసత్తులు, పూనకాలు, పోతురాజుల ఆటలు, డోలు దరువుల మద్య ఊరేగింపుగా తీసుకెళ్లి మహంకాళి అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ వల్లూరి చిన్న బీరప్ప, శెల్వోజీ చిట్టె రమేష్ కురుమ, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, కుల పెద్దలు వల్లూరి ఆంజనేయులు, బాలయ్య, దడిగే నారయ్య, వెంకటయ్య, జమ్మ మల్లేష్, నర్సింహ, ఐలయ్య, రాసుల భాలయ్య, బాషా, రాసుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుందాం

- దేవరయాంజాల్‌లో భీమిడి జైపాల్ రెడ్డి నివాళి
- తూంకుంట మున్సిపల్ పరిధిలో 39వ వర్ధంతి

**షామీర్ పేట,మేజర్ న్యూస్ (జూలై 6):** భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి దేవరయాంజాల్‌లోని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పెండం లక్ష్మినారాయణ, ధర్మకర్త నానిగళ్ళ హరిగోపాల్, మాజీ ధర్మకర్త బక్కొల శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందాళ రాము, నాయకులు ఈరగల్ల మహేందర్, నానిగళ్ళ హరికృష్ణ, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ – "జగ్జీవన్ రామ్ గారు స్వాతంత్ర్య సమరయోధుడు, దీర్ఘకాలిక కేంద్ర మంత్రి, భారత ఉపప్రధానిగా



దేశసేవ చేసిన మహానుభావుడు. ఇండో–పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారు. హరిత విప్లవానికి నాంది పలికారు. కష్టకాలంలో దేశాన్ని ఆహార సంక్షోభం నుంచి రక్షించారు. కార్మిక, వ్యవసాయ, రవాణా, సమాచార, పునరావాస, రక్షణ తదితర శాఖల మంత్రిగా నిరంతరం పేదల అభ్యున్నతికి కృషి చేశారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనదే" అని పేర్కొన్నారు.

# నాగారం విద్యార్థుల ప్రతిభకు జాతీయ గుర్తింపు : చైర్మన్ చంద్రా రెడ్డి

## జాతీయ తైక్వాండో మెడల్ అవార్డు కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కీసర, మేజర్ న్యూస్ (జూలై 6):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని టైగర్ కబ్స్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన విద్యార్థులను సత్కరించే "మెడల్ & సర్టిఫికేట్ అవార్డు కార్యక్రమం" ఆదివారం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ,
"క్రీడలు విద్యార్థులకు శారీరక బలంతో పాటు మానసిక దృఢత్వం కూడా కలిగిస్తాయి. క్రీడల ద్వారా విద్యారంగంలోనూ మెరుగైన అవకాశాలు లభిస్తాయి. విజేతలందరూ నూతన తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు," అని ప్రశంసలు కురిపించారు.
ఈ కార్యక్రమంలో నాగారం బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కె. నాగరాజ్ యాదవ్, తైక్వాండో అకాడమీ నిర్వాహకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.జూన్ 23 నుండి 25వ తేదీలలో ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్‌లో జరిగిన సబ్ జూనియర్ మరియు జూనియర్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ – 2025 పోటీల్లో అకాడమీకి



చెందిన 17 మంది విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రతిభ కనబరిచారు.
**విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:**
గోకా రామ్ – గోల్డ్ మరియు సిల్వర్ (అండర్ 41 కేజీ)
సాయి హృషీకేశ్ – సిల్వర్ (అండర్ 63 కేజీ)
నాగ వైష్ణవి – గోల్డ్ (అండర్ 59 కేజీ)
గోకా లక్ష్మణ్ – సిల్వర్
గోకా చరణ్ – సిల్వర్
రిత్విక – సిల్వర్ మరియు బ్రాంజ్
వీక్షా నాయుడు – సిల్వర్

**విజేతలతో ముఖ్య తిథులు..**
**చంద్రా రెడ్డి, నాగ రాజు**

అనుజా – సిల్వర్
వైష్ణవి – సిల్వర్
అకాడమీ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ జి. శివ కుమార్ మాట్లాడుతూ,
"విద్యార్థుల కృషి, నిబద్ధత, పోటీ ఆత్మ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుంది. మీరు సాధించిన విజయాలు తల్లిదండ్రులకు, అకాడమీకి, రాష్ట్రానికి గర్వకారణం. విజయం ఒక్క లక్ష్యం కాదు – ప్రతి శ్రమే విజయానికి దారితీస్తుంది," అని పేర్కొన్నారు.

# పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ చేయించాలి...

## ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా కుక్కలకు వ్యాక్సిన్ పంపిణీ

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 06):** నేటి కాలంలో మన ఇళ్లలో కుక్కలను పిల్లలతో సమానంగా పెంచుకుంటున్నారని, వాటికి క్రమం తప్పకుండా వ్యాక్సిన్లు వేయించాలని వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఎడి డాక్టర్ కె.పూర్ణ చంద్రరావు తెలిపారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్ డే ను పురస్కరించుకుని వికారాబాద్ ఏరియా పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జంతువుల, పక్షుల నుంచి మనుషులకు వ్యాధులు సోకితే నిర్లక్ష్యం చేయ కుండా వైద్యం చేయించుకోవాలని సూచించారు. కుక్కలు కరిస్తే రేబిస్ వ్యాధి వస్తుందని, కుక్కలు మనుషులకు కాటు వేస్తే వెంటనే వైద్యులను




సంప్రదించాలని తెలిపారు. మన ఇంట్లో పెంచుకునే కుక్కలను క్రమం తప్పకుండా పశువుల డాక్టర్ సలహా మేరకు వ్యాక్సిన్లు వేసుకోవాలని తెలిపారు. ఈ జూనోసిస్ డే సందర్భంగా ఉచిత వ్యాక్సిన్ ఇచ్చిన ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడి డాక్టర్ కె. పూర్ణచంద్రరావుని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. మొత్తం 36 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చామని, ఇందులో పోలీసు శాఖకు చెందిన కుక్కలకు కూడా వ్యాక్సినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమేష్, సిబ్బంది హాజీ, అశోక్, మహేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నివాళులర్పిస్తున్న దళిత సంఘ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 06)** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు కుల్కచర్ల మండలం కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ మాట్లాడుతూ... దేశంలో ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశ రాజకీయాలలో చేరగని ముద్ర వేసుకున్నాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యహరిచంద్ర, అడ్వకేట్ రాములు, స్థానిక దళిత సంఘం నాయకులు గుండుమల్ల నర్సింలు, వెంకట్రాములు, కొమ్ము శ్రీనివాస్, చుక్కయ్య, వినోద్, మొగులయ్య, వెంకట్రాములు, రాములు, పెంటయ్య, బందయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మైలారం పాదయాత్రగా బయలుదేరి వెళ్లిన భక్తులు



మైలారం కాలినడకన బయలుదేరి వెళ్తున్న భక్తులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 06)**కుల్కచర్ల మండల పరిధిలోని కామునిపల్లి నుండి భక్తులు ఆదివారం తొలి ఏకాదశిని పురస్కరించుకొని దోమ మండల పరిధిలోని మైలారం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి పాదయాత్రగా భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి యొక్క దర్శనానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక తతోనే మానసిక ప్రశాంతత చేకూర్తుందని అన్నారు.

## తొలి ఏకాదశి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



తొలి ఏకాదశి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు.

**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 06)** పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆషాఢ తొలిఏకాదశి పండుగని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, విశిష్ట అలంకరణ, శ్రీ సత్యనారాయణ వ్రతం మరియు కళ్యాణ మహోత్స వంలో పరిగి శాసనసభ్యులు డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి–ఉమారెడ్డి గార్ల దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,కమిటీ సభ్యులు, ఆలయ కార్యదర్శి,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు.

# శేషాద్రి నగర్ కాలనీ ఆదర్శ కాలనీగా ఏర్పాటు చేస్తా...

## 70 ఓట్ల మెజార్టీతో అధ్యక్షునిగా విష్ణువర్ధన్ రెడ్డి విజయం

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 06): ప్రతి ఒక్కరితో సమన్వయంతో కలిసి, అందర్నీ కలుపుకొని శేషాద్రి నగర్ కాలనీలో మిగిలిన పనులు పూర్తి చేసి కాలనీ ఆదర్శ కాలనీగా ఏర్పాటు చేస్తానని నూతన అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్ శేషాద్రి నగర్ లో పోటా పోటీతో నూతన అధ్యక్షునికి ఓటింగ్ సాయంతో ఎన్నుకోవడం జరిగింది. బరిలో కాలనీ అధ్యక్షులుగా తిప్పిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మధ్యలో జరిగిన ఓటింగ్‌లో ప్రత్యార్థి తిప్పిరెడ్డి కన్నా 70 ఓట్ల మెజార్టీతో విష్ణువర్ధన్ రెడ్డి నీ కాలనీవాసులు నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా బి. నర్సింగ్ రావు, ఎ. బాల్ రాజ్, డాక్టర్ పి.శ్రీనివాస్, శ్రీను నాయక్ లు వ్యవహరించారు. నూతనంగా ఎన్నుకోబడిన విష్ణువర్ధన్ రెడ్డిని కాలనీవాసులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... కాలని వాసులందరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు, కాలనీకి తన సేవలు మెచ్చి మరో మారు అధ్యక్షునిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటికీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. కాలనీలో మిగిలిపోయిన పనులన్నీ ప్రజా ప్రతినిధులతో అధికారులను, కాలనీవాసుల సమన్వయంతో కలిసి అందర్నీ కలుపుకొని మిగిలిన పనులు పూర్తిచేసి శేషాద్రి నగర్ కాలనీ ఆదర్శ కాలనీగా ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ నియమకానికి పూర్తి సహకారం అందించిన కాలనీ వాసులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



శేషాద్రి నగర్ కాలనీలో నూతన అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నిక.

# మృతుడి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 06):** మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన కాటిక జంగయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి జంగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం మృతుడి కుటుంబీకులను ఓదార్చి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించినవారిలో బికెఆర్ వెంట గ్రామస్థులు, నాయకులు యాదయ్య, కృష్ణయ్య, జంగయ్య,హరికృష్ణ, సాద్విజన్, నరేష్, యాదయ్య తదితరులు ఉన్నారు. అదేవిధంగా కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఏనుక శేఖర్ అనారోగ్యంబారినపడి గత 10 రోజుల కిందట మృతిచెందాడు. ఈ మేరకు నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడి కుటుంబీకుల ఇబ్బందులు గుర్తించి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి 100 కిలోల బియ్యాన్ని సమకూర్చగా యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, మాజీ వార్డుసభ్యులు, నాయకులు ఏనుక శ్రీశైలం, పడాల కిషన్, బందెల అమర్‌నాథ్, పడాల నరేష్‌లు శేఖర్ కుటుంబీకులకు అందజేశారు.





# శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

## జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, అందెల శ్రీరాములు

**బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 06):** శ్రీ సత్య సాయి నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ శ్రీ సత్య సాయి నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ వ్యవస్థాపకులు, చైర్మన్ తులసి వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు లతోపాటు ఎం ఎం సి కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కరుణానిధి, కార్పొరేటర్లు చెవ్వ శ్రవణ్, నీలా రవి నాయక్, ఇంద్రవత్ రవి నాయక్, అరుణ ప్రభాకర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ధ్యాసాని తిరుపతి రెడ్డి, విక్కీ సాగర్, తుమ్మల రమేష్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, కాశి రామ్ యాదవ్, రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నిఖిల్ సింగ్, జెడి పవన్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఆంధ్ర తెలంగాణ జోన్ ఈ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ క్రీడా పోటీలు...



**మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 6):** మణికొండ మున్సిపల్ పరిధిలోని ఫ్యూచర్‌కిడ్స్ స్కూల్ ఆంధ్ర తెలంగాణ జోన్ ఈ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ క్రీడా పోటీలు అల్కాపూర్‌లో గల జయశంకర్ పార్కులో శనివారం మొత్తంగా 14 బాలికల జట్లు పోటీల్లో పాల్గొనగా అండర్ 14 మరియు 16లలో మొదటి స్థానం ఫ్యూచర్‌కిడ్స్ స్కూల్ కైవసం చేసుకొగా, రెండవ స్థానం నాసిర్ బాలికల పాఠశాల, మూడవ స్థానం సుజాత గర్ల్స్ సాధించారని ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ శైలజరావు, మణికొండ బాల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి కొ ఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు, కోశాధికారి హరినాథ్‌రెడ్డి, ఇంటర్ నేషనల్ కోచ్ ఆరబిందో, రిపరీ వినోద్‌కుమార్, రాజీరెడ్డి, నార్మన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ బాల్ బ్యాట్మింటన అసోసియేషన్ ముఖ్య సలహాదారు అందె లక్ష్మణ్‌రావు, చీఫ్ పాట్రన్, స్థానిక మాజీ కౌన్సిలర్ నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తమంగా ఆట ఆడిన వారిని నేషనల్ లెవెల్ పోటీలకు పంపండం జరుగుతుందని అన్నారు.

## మక్తమాధారంలో ఘనంగా మొహర్రం వేడుకలు



మొహర్రం వేడుకల్లో పూజలు నిర్వహిస్తున్న ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మా

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 06):** కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో ఆదివారం మొహర్రం పండుగ వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీత, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా పీర్లను దర్శించుకొని వారు ఫాతియాలు సమర్పించారు. అనంతరం ముస్లీం, మైనార్టీలు ఏఎమ్‌సి చైర్మన్ దంపతులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు షాబుద్దీన్, బాల్‌రాజ్, చెన్నయ్య, నారాయణ, యాదయ్య, చంద్రయ్య, ముస్లిం సోదరులు శంషోద్దీన్, సాదిక్, కరీం, మూఈస్, సమీర్, మైబ్అలి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేటలో చాతుర్మాస్య యజ్ఞం ప్రారంభం



కేశంపేట శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న చాతుర్మాస్య యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 06):** కేశంపేట మండల కేంద్రంలోని శ్రీసీతారాజాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం భక్తులు చాతుర్మాస్య యజ్ఞం ప్రారంభించారు. యజ్ఞాన్ని నాలుగు నెలల పాటు కొనసాగిస్తామని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ మఠం చంద్రశేఖర్, మాజీ ఎంపిపి విశ్వనాథం, మాజీ సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, భక్తులు విజయరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అనసూయమ్మ, బాల్‌రెడ్డి, రాఘువేందర్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాజకీయ పార్టీగా రూపొందాలి

**● స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు నుండి జెడ్పీ చైర్మన్ వరకు పోటీ చేయాలి ●ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 06)**: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రాజకీయ పార్టీగా ఎదగాలని ప్రతి వార్డుకు పోటీ చేయాల్సిన అవసరం ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లి లో వికారాబాద్ జిల్లా బిజెపి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అధికారంలోకి రాగలవుతామ ని ఆయన పేర్కొన్నారు. దేశభక్తి దైవభక్తి ఉంటే ఆర్‌ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ లోను చేరాలని రాజకీయ పార్టీగా ఉనికి చాటుకోవాలంటేనే బిజెపిలో కొనసాగాలని ఆయన హెచ్చరించారు వికారాబాద్ నియోజకవర్గంలో ప్రతి వార్డులో పోటీ చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలో కూడా 594 సర్పంచ్‌ల అభ్యర్థుల జాబితా రూపొందించి తనకు పంపాలని ఆయన ఆదేశించారు. ప్రజల్లో పార్టీ రాజకీయ పార్టీగా రూపొందించడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు గ్రూపులు విభేదాలు పక్కన పెట్టి పార్టీ పట్టిసీత కోసం ముందుకు సాగాలని ఆయన సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ బాగున్నప్పుడే రాష్ట్ర జాతీయ స్థాయిలో పార్టీ బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు గ్రూపులు విభేదాలు పక్కన పెట్టి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన హితువు పలికారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి సీనియర్ నాయకులు రమేష్ కుమార్ రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప పెద్దింటి నవీన్ కుమార్ దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు శంకర స్వామి, యాదగిరి పేట శంకర్, కార్తీ తడకల మోహన్ రెడ్డి ఆశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెల్టర్నస్ రిసార్ట్‌పై చర్యలు తీసుకోవాలి

## చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 06): సర్పన్‌పల్లి ప్రాజెక్టులో బోటింగ్ చేస్తు ఇద్దరు మహిళల మృతులకు కారకులైన రీసార్ట్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయత్రం ప్రాజెక్టు వద్దకు వెళ్లి అక్కడ రీసార్ట్‌ను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఇక్కడ జరుగుతుందని మొత్తం ఇల్లీగల్ పనులను ఈ రీసార్ట్‌కు ఎలాంటి అనుమతి లేదని పేర్కొన్నారు. కాలం చెల్లిన బోటింగ్‌లు ఉపయోగించి ప్రజల ప్రాణాలను తీశారని మండిపడ్డారు. టూరిజంగా ఎంతో అభివృద్ధి చెందవాల్సి ఈ ప్రాంతాన్ని ఇల్లీగల్ ప్రాంతంగా పేరు తేచ్చారన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేట్టారని అంతేకాకుండా ప్రాజెక్టులో బోటింగ్ వ్యాపారం చేసి లక్షలు సంపాదిస్తున్నారని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగి ఈ అక్రమ నిర్మాణాలకు అప్పటి మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికి వీరు కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవవడం గమనార్హం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నేతలకు కూడా లోపాయికారి ఒప్పందం ఉందేమోనని మండిపడ్డారు. వెంటనే పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులుస్పందించి ఇల్లీగల్‌గా కొనసాగుతున్న రీసార్ట్‌ను సీజ్ చేయాలని తెలిపారు. ఆయనతో పాటు బీజేపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నాయకులు వడ్ల నందు తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్



కేసు వివరాలను వెల్లడిస్తున్న పరిగి ఎస్సై సంతోష్ కుమార్.

పరిగి. మేజర్ న్యూస్ (జులై 06). పరిగి బస్టాండ్ లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మహిళను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. ఆదివారం పరిగి పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ నెల 5వ తేదీ సాయంత్రం సమయంలో పరిగి బస్టాండ్ లో ఒక వృద్ధ మహిళ పరిగి బస్టాండ్ లో బస్సు ఎక్కుతున్న సమయంలో గుర్తుతెలియని దొంగలు పట్టి వృద్ధ మహిళ మెడలో ఉన్న బంగారు పత్తీలు నల్లపూసలు కలిగిన పుస్తెలతాడును దొంగలించారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా బస్టాండ్ లోని సీసీ కెమెరాలు తనిఖీ చేసి నిందితురాలను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. పరిగి పట్టణం తుంకుల గడ్డకు చెందిన కావాలి అనంతమ్మ (నిందితురాలు) నుండి 16 బంగారు పట్టీలు, ఒక పుస్తె ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు . నిందితురాలు గత ఏప్రిల్ నెలలో కొడంగల్ బస్టాండ్ లో దొంగతనాలు చేసి పట్టుబడి జైల్లో ఉండి బెయిల్ పై బయటికి వచ్చి మళ్లీ దొంగతనాలు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు.

**రిమాండ్‌కు తరలింపు....**
**పరిగి ఎస్సై సంతోష్ కుమార్....**




నిందితురాలు గతంలో కూడా పరిగి బస్టాండ్‌లో దొంగతనం చేసినట్లుగా అంగీకరించినట్లు వివరించారు. నిందితురాలిపై క్రిమినల్ హిస్టరీ షీట్ ఓపెన్ చేసి నిత్యం నిందితురాలపై నిఘా ఉంచేటట్టుగా చూసుకుంటామని పేర్కొన్నారు. నిందితురాలును జడ్జి ముందు హాజరు పరచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 06):భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్గీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గాయత్రి నగర్ చౌరస్తాలో దళిత సంక్షేమ సమితి అధ్యక్షులు బైగళ్ల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమావేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్లు బైగళ్ల బాలమణి, గజ్జల రామచంద్ర హాజరై పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక కమిటీ సభ్యులు మనసురాబాద్ బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు సిద్దేశ్వర చారి, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల అడుగుజాడల్లో నడుచుకోవాలి

**– చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 6) :**
అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం పోరాడిన యోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్థంతి, శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....

సమైఖ్య భారతవని కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. కులరహిత సమాజం కోసం బాబు జగ్జీవన్ ఎంతో పాటుపడ్డారని, దళితులు ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, అడెట్ల శ్రీనివాస్, శర్వలింగం, బురాన్ విఠలయ్య,



ప్రతాప్‌రెడ్డి, మిట్టా పరమేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ఆశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, క్రిష్ణమోహన్, మల్గారి మధుకర్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, జైపాల్‌గౌడ్, చాకలి శ్రీనివాస్, గణేష్, జైసింహారెడ్డి, సుభాన్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను.
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072